
RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి107 పేజీలు 04 బుధవారం01 అక్టోబర్ 2025




## బాకీ కార్డు.. కాంగ్రెస్‌కు ఉరితాడు

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ 'బాకీ కా ర్డు' ఆ పార్టీకి ఉరితాడైతదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎం ఎల్ఏ హరీశ్‌రావు వ్యాఖ్యానించారు100 రో జుల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తామని చెప్పిన కాంగ్రెస్ స ర్కార్ 700 రోజులైనా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించా రు. రేవంత్ రెడ్డి అబద్ధపు మాటలతో పాలన కొనసాగి స్తూ సిఎం కుర్చీ విలువ తీశారని మండిపడ్డారు. ప్రతి గడపగడపకు ఈ కాంగ్రెస్బాకీ కార్డును అందించి, ఆ పార్టీ మోసపూరిత పాలనపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు



## తెలంగాణ మరో రెండు కొత్త ఎయిర్ పోర్టులు

మన సాక్షి గొంతుక డెస్క్ మొదటి ప్రాధాన్యం వరంగల్ లోని మామునూరుకు ఉంది. ఆ తర్వాత రామగుండం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ లకూ పచ్చజెండా ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే తాజాగా మరో రెండు జిల్లాల్లో ఎయిర్ పోర్టులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం అందుతోంది. కొత్తగా నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. రానున్న రెండు మూడేళ్లలో వీటిని పూర్తి చేసేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.తాజాగా నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లోనూ విమానాశ్రయాల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి.




## ట్రంప్‌నకు 200 కోట్లు చెల్లించిన యూట్యూబ్

మన సాక్షి గొంతుక డెస్క్ 2023లో యూట్యూబ్ ట్రంప్ ఛానల్‌పై బ్యాన్ ఎత్తేసినప్పటికీ, ట్రంప్ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.యూట్యూబ్ నుంచి వచ్చిన సెటిల్మెంట్ డబ్బు నుండి ఎక్కువ భాగం వైట్ హౌస్ బాల్రూమ్ కోసం కేటాయించారు.ఒప్పందం నిబంధనల ప్రకారం.. చెల్లింపులో 22 మిలియన్ డాలర్లు ట్రంప్ అభ్యర్థ మేరకు వైట్ హౌస్‌లో కొత్త బాల్‌రూమ్ నిర్మాణానికి కేటాయించారు. మిగిలిన 2.5 మిలియన్ డాలర్లు అమెరికన్ కన్జర్వేటివ్ యూనియన్, వారి ఖాతాలు కూడా ఇదే విధంగా ప్రభావితమైన తర్వాత యూట్యూబ్ పై దావాలో చేరిన వ్యక్తుల బృందానికి ఇవ్వనున్నారు.

## తెలంగాణలో రికార్డ్ స్థాయిలో ధాన్యం ఉత్పత్తి..



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సారి ఏకంగా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ విధానాన్ని అత్యవసరంగా సవరించాలని ఆయన కోరారు. ధాన్యం సేకరణకు కేంద్రం ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని అన్నారు. అదనపు ధాన్య సేకరణ, రవాణా సౌకర్యాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ ఖరీఫ్ సీజన్ లో దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేయబోతున్నామని తాము ఆశిస్తున్నామని అన్నారు



## స్టాలిన్‌కి విజయ్ సవాల్

మన సాక్షి గొంతుక డెస్క్ కరూర్ సభలో తాను కాని, తన పార్టీ నిర్వాహకులు కాని ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించ లేదని టీవీకే అధినేత విజయ్ తెలిపారు. తాము ఎటువంటి తప్పు చేయలేదని, కాని తన పార్టీ నాయకులు, సోషల్ మీడియా యూజర్లపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటే తనపైన తీర్చుకోవాలని, వారిని తాకవద్దని నేరుగా ముఖ్యమంత్రి స్టాలిన్ పేరు చెబుతూ విజయ్ సవాలు చేశారు.

## దసరాకు చుక్కా..ముక్కా బంద్



మన సాక్షి గొంతుక డెస్క్ దసరా పండక్కి చుక్క, ముక్క తిందాం అంటే ముందే ప్లాన్ చేసుకోవాలని ప్రజలు అనుకుంటున్నారు. హిందువులలో పెద్ద పండుగ దసరా కావడంతో వ్యాపారస్తులు కూడా ప్రజలకు అనుకూలంగా ముందు రోజే మాంసం అమ్మాలని ప్లాన్ చేస్తున్నారు. మాంసం వ్యాపారస్తులు ప్రజలకు ముందస్తు సమాచారం ఇస్తున్నారు. అందుకే ముందు జాగ్రత్తగా ఈ రోజే రెండు రోజులకు సరిపడా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం రాత్రి సమయంలో లేదా మధ్య రాత్రి ముందస్తు గా మటన్, చికెన్, మందు తెచ్చుకొని , మరుసటి రోజు దసరా పండుగ చేసుకోవాలని అనుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో ఒక రోజు తర్వాత బుధవారం రోజున దసరా పండుగ చేసుకోవాలని ఆలోచన చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రజలు రెండు రోజులు దసరా పండుగ చేసుకుంటారు.



# భారీ వర్షాలకు బోధపురం జొన్నల వాగు బ్రిడ్జి నీట మునిగింది

వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే రహదారి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయివెంకటాపురం సెప్టెంబర్ (30) మన సాక్షి గొంతుక న్యూస్ రిపోర్టర్ బోరా శివనాగప్రసాద్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోదాపురం గ్రామపంచాయతీ పరిధిలో భద్రాచలం నుంచి వెంకటాపురం కి వెళ్లే రహదారి గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు అడివి ప్రాంతాల నుంచి వచ్చిన నీరు మరియు పైన ఉన్న ప్రాజెక్టు వరద పోటుకు గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో జిన్నలవాగులో నీరు నిలువ ఉండడంతో భద్రాచలం నుండి వెంకటాపురం వెళ్ళు రహదారి పై పూర్తిగా నీరు నిలవడం తో రాకపోకలు స్తంభించాయి. కానీ వాహనదారులు ఆ ఆలుబాక జిన్నల వాగు ప్రమాదపు బ్రిడ్జి మీద ద్విచక్ర వాహనాలు దాటించే క్రమంలో ప్రమాదాల కి గురవుతున్నారు.కానీ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి కి మండల తహసిల్దార్ కి గ్రామస్తులు చరవాణి తో మాట్లాడి సమస్యను చెప్పిన, రోడ్డుకి అడ్డంగా భారీ గేట్లు గాని, ప్రమాదానికి అడ్డుకోవడానికి గ్రామపంచాయతీ సిబ్బంది గాని లేదా పోలీస్ సిబ్బంది గానీ ఎవరు ఇక్కడ పర్యవేక్షించడానికి పెట్టలేదు.దీనితో వాహనదారులు జిన్నల వాగు మునిగిపోయిన బ్రిడ్జి మీద రాకపోకలు సాగిస్తూ ఉండగా అప్పటికే ధ్వంసమైన రోడ్ల గుంతలలో పడి గాయాలపాలు అవుతున్నారు. ఇది ఇలాగే ఉంటే మరణాలు సంభవించే అవకాశం ఉంది. కాబట్టి తక్షణమే తహసిల్దార్ గారు కానీ ఘటన స్థలాన్ని పర్యవేక్షించి ప్రమాద హెచ్చరికలు బారికెట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు బకాయిలుగా ఉన్న 6 నెలల కేంద్ర ప్రభుత్వ బియ్యం పంపిణీ కమీషన్ డబ్బులను వెంటనే చెల్లించగలరని.



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// ప్రతి నెలకు సంబంధించిన కమీషన్ అదే నెలలో చెల్లించవలసినదిగా, అలాగే కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన గౌరవ వేతనం 5000 రూ.లు మరియు కమీషన్ పెంపును అమలు చేయవలసినదిగా తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలశాఖా మాత్యులు నలిమెడ ఉత్తం కుమార్ రెడ్డి గారిని –ఈరోజు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు సెక్రటేరియట్ లో కలసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.రాష్ట్రం లోని రేషన్ డీలర్లు సన్నబియ్యం పంపిణీ ని పూర్తి నిబద్ధత తో పారదర్శకంగా పనిచేస్తూ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, కుటుంబ పోషణలో చాలా కష్టాలను ఎదుర్కుంటున్నారని పేర్కొంటూ, గత ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు (6 నెలలు) కేంద్ర ప్రభుత్వ బియ్యం పంపిణీ కమీషన్ మొత్తాన్ని 6 నెలలుగా చెల్లించకపోవడంతో బతుకమ్మ,దసరా వంటి పండుగలు కూడా జరుపుకోలేని ధీనస్థితి లో డీలర్ల కుటుంబాలు ఉన్నాయని ఉత్తమ్ గారితో మొరపెట్టుకోవడం జరిగింది.మినిష్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందన:– అనివార్యకారణాల వలన మీరు పంపిణీ చేసిన బియ్యం కమీషన్ డబ్బులను మీకు నిర్ణీత సమయంలో ఇవ్వలేకపోయామని, ముఖ్యంగా బతుకమ్మ ,దసరా పండుగలకు మీకు డబ్బులు అందివ్వలేకపోవడం బాధాకరమని వీలయినంత తొందరగా మీకు కమీషన్ డబ్బులు అందజేస్తామని మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బత్తుల రమేష్ బాబు సమర్పించిన మెమోరాండం కు మినిష్టర్ గారి (పి.ఎ.ద్వారా) లెటర్ టాగ్ ఆన్ చేసి ఫైనాన్స్ మినిష్టర్ బట్టి విక్రమార్క గారికి అత్యవసరం గా పంపించడం జరిగింది.భవిష్యత్తులో ఇలా జరుగకుండా చూస్తానని స్పష్టం చేశారు. మానిఫెస్టో లో పెట్టిన గౌరవ వేతనం , కమీషన్ పెంపు మరియు ఇతర డిమాండ్లను తప్పకుండా విడతల వారిగా అమలు చేస్తామని తెలిపారు. రేషన్ డీలర్లు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నమ్మకం తో , విధేయతతో ఉన్నారని వారి నమ్మకాన్ని ఎప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేయదన్నారు . అన్ని జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో మినిష్టర్ గారితో సమావేశం ఏర్పరచాలని రమేష్ బాబు కోరగా తప్పకుండా అతి త్వరలో నిర్వహిస్తానని మినిష్టర్ గారు హామీ ఇచ్చారు.కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి సువర్ణ లక్ష్మీనారాయణ ,రాష్ట్ర ప్రతినిధులు తోట సమ్మయ్య ,ఎలుగని భాను చందర్, వెంకన్న తదతరులు పాల్గొన్నారు.

# దుర్గామాత దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలి: శంకర్‌పల్లి మాజీ

## మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుందని శంకర్‌పల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని 12వ వార్డు విఠలేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో మంగళవారం 9వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర్ జోషి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, చండీ హెూమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ చైర్పర్సన్ మాట్లాడుతూ శాంతి సౌభాగ్యాలతో ప్రతి ఒక్కరు జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్టు ఆమె చెప్పారు. అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తి,శ్రద్ధలతో దసరా పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్యవివాహాల నిర్మూలన దిశగా భారత్: 69 తగ్గుదల



2030 నాటికి బాల్యవివాహ రహిత దేశంగా మలుస్తాం: అశ్రిత డైరెక్టర్ నాగరాజుహైదరాబాద్, సెప్టెంబర్ 30 (మన సాక్షి గొంతుక) భారతదేశంలో బాల్యవివాహాల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు జస్టిస్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్సీ) విడుదల చేసిన తాజా నివేదిక వెల్లడించింది. 'టిప్పింగ్ పాయింట్ టు జీరో' నివేదిక ప్రకారం, బాలికల వివాహాలు 69%, బాలుర వివాహాలు 72% తగ్గాయి. అస్సాంలో 84%, మహారాష్ట్ర-బీహార్‌లో 70%, రాజస్థాన్‌లో 66%, కర్ణాటకలో 55% తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది.చట్టం, విద్య, అవగాహనతో లక్ష్య సాధనఈ సందర్భంగా జేఆర్సీ జాతీయ కన్వీనర్ రవికాంత్ మాట్లాడుతూ, "చట్టపరమైన చర్యలు, విద్యా అవకాశాలు, అవగాహన కార్యక్రమాల కలయికతో 2030 నాటికి భారత్‌ను బాల్యవివాహ రహిత దేశంగా మలుస్తాం," అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఎన్జీవోల కీలక పాత్రఅశ్రిత హైదరాబాద్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, "బాల్యవివాహాల నిర్మూలనలో ఎన్జీవోలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గ్రామస్థాయి అవగాహన, పాఠశాలల్లో ప్రచారాలు, పంచాయతీ స్థాయిలో చైతన్య కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లా పరిపాలన, పోలీసులతో సమన్వయంతో అనేక బాల్యవివాహాలను అడ్డుకున్నాం. ప్రతి చిన్నారికి చదువు, స్వతంత్ర జీవనం కల్పించడమే మా లక్ష్యం. 2030 నాటికి ఈ నేరాన్ని పూర్తిగా నిర్మూలించడంలో చట్టం, అవగాహన, విద్య కీలక సాధనాలుగా నిలుస్తాయి," అని పేర్కొన్నారు.పేదరికం, సంప్రదాయాలు ప్రధాన కారణాలునివేదిక ప్రకారం, పేదరికం (91%), బాలికల భద్రత (44%), సంప్రదాయాలు, నమ్మకాలు బాల్యవివాహాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 'బల్ వివాహ్ ముక్త్ భారత్' ప్రచారం 99% మందికి తెలిసినట్లు, ఎన్జీవోలు ఈ ప్రచారంలో చోదక శక్తిగా నిలిచాయని నివేదిక స్పష్టం చేసింది. విద్యా రంగంలో, 31% గ్రామాల్లో 6-18 ఏళ్ల బాలికలందరూ పాఠశాలకు హాజరవుతున్నారు. అయితే, బీహార్‌లో 9%, మహారాష్ట్రలో 51% బాలికలు మాత్రమే చదువుకుంటున్నారని, అసమానతలు కొనసాగుతున్నట్లు నివేదిక వెల్లడించింది.కఠిన చట్ట అమలు అవసరంబాల్యవివాహ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, తప్పనిసరి వివాహ నమోదు, 'బల్ వివాహ్ ముక్త్ భారత్' పోర్టల్ గురించి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని నివేదిక సూచించింది. అలాగే, జాతీయ స్థాయిలో 'బాల్యవివాహ వ్యతిరేక దినోత్సవం' ఏర్పాటు చేయాలని పేర్కొంది.



# రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సందర్భం

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆర్ జి%-%1 ఏరియా వర్క్‌షాప్ ఆలయంలో నిర్వహించిన దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ శ్రద్ధా పూర్వక కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల శాంతి, సమృద్ధి మరియు ప్రాంత అభివృద్ధి కోసం ఆ అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, దుర్గామాత చిత్రం బహూకరించారు.ఈ కార్యక్రమంలోఆర్ జి%-%1 జీఎం శ్రీ లలిత్ కుమార్ , డిప్యూటీ జీఎం జితేందర్ సింగ్ , ఇతర సింగరేణి అధికారులు, కార్మికులు, మరియు అనేకమంది స్థానిక భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించబడింది.ప్రజల ఆశీర్వాదాలు, దేవి కృపతో రామగుండం మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.





# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్ ఖమ్మం కమిషనర్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు ఎం ఏ.రహీమాన్, ఏసీపీ, వైరాపి.సత్యనారాయణ, ఎస్సై (ఐటీ కోర్ టీమ్)వి వెంకటేశ్వర్లు, ఎస్సై (విఆర్) ఎండి సలీమ్, ఆర్ఎస్ఐ , సిఏఆర్ , జె.వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ ఏన్కూరు పిఎస్ ఎస్.కె సయాద్ హుస్సేన్, హెచ్ సి సి ఎస్ బి, శ్రీమతి జి కాంతి సీనియర్ అసిస్టెంట్ సిపిఓ, ఖమ్మంఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం,ఆర్ ఐ కామరాజు పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పాలమాకుల జంగయ్యకు సిపిఐ జాతీయ సమితిలో చోటు



శంషాబాద్‌లో ఘన సన్మానం మన సాక్షి గొంతుక.శంషాబాద్, సెప్టెంబర్ 30: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగర్‌లో జరిగాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్యను జాతీయ సమితి సభ్యునిగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. ఈ ఎన్నిక తర్వాత మొదటిసారిగా శంషాబాద్‌కు చేరుకున్న జంగయ్యను సోమవారం శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు, ఏఐటీయూసీ నాయకుడు గిలకరాజు తదితరులు పాల్గొన్నారు. కార్మిక, రైతు ఉద్యమాల్లో జంగయ్య సేవలను పలువురు కొనియాడారు.పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, "జంగయ్య ఎన్నిక సిపిఐ ఉద్యమానికి కొత్త ఊపిరి లభించినట్టుంది. తెలంగాణలో కార్మిక, రైతు సమస్యలపై జాతీయ స్థాయిలో గళమెత్తేందుకు ఈ ఎన్నిక దోహదం చేస్తుంది," అని అన్నారు.ఆర్. యాదగిరి మాట్లాడుతూ, "రంగారెడ్డి జిల్లాలో జంగయ్య చేసిన కృషి అందరికీ ఆదర్శం. జాతీయ సమితిలో ఆయన ప్రాతినిధ్యం మా జిల్లాకు గర్వకారణం," అని పేర్కొన్నారు.నర్రగిరి మాట్లాడుతూ, "శంషాబాద్ మండలంలో కార్మికుల హక్కుల కోసం జంగయ్య నిరంతరం పోరాడారు. ఆయన జాతీయ సమితిలో చేరడం మా ఉద్యమానికి బలం," అని తెలిపారు.పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ, "ఈ గౌరవం నాకు లభించినందుకు పార్టీకి కృతజ్ఞతలు. కార్మికులు, రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రతిబింబించేందుకు నా వంతు కృషి చేస్తాను. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే నా లక్ష్యం," అని అన్నారు.విశేషం: జంగయ్య ఎన్నిక తెలంగాణలో సిపిఐ బలోపేతానికి ఊతం ఇస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని// రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ఆర్ జి %-%1 జీడికే11. ఇంక్లైన్. ఆలయంలో దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గామాతకు ప్రార్థనలు చేసి ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ఆశీర్వాదాలు కోరారు.



అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి%-%1 జీఎం శ్రీ లలిత్ కుమార్ గారు, సింగరేణి అధికారులు, కార్మికులు మరియు స్థానిక భక్తులు పాల్గొని పూజలు అన్నదాన కార్యక్రమం భక్తులు అందరూ నిర్వహించారు...

# కుల రహిత సమాజంపై పోరాడుదాం న్యూడెమోక్రసీ

తిరుమలయపాలెం సెప్టెంబర్ 30 //మన సాక్షి గొంతుక// మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఆదర్శం వర్గ రహిత సమాజం కోసం పోరాడుదాం న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ స్థాపించి153 సంవత్సరాలైన సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బచ్చోడు గ్రామంలో కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను153 అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పూలే పోరాడాడు అని రాజేంద్రప్రసాద్ అన్నారు. వారు మాట్లాడుతూ మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు సావిత్రిబాయి పూలే, సమాజంలో మొదటి పంతులమ్మగా అక్షరాలు తీర్చిదిద్ది బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడం కోసం చాలా కృషి చేశారని అన్నారు న్యూడెమోక్రసి మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ మన భారత దేశంలో వర్ణవ్యవస్థలో కానీ, దాని వారసురాలుగా ఉన్న కుల వ్యవస్థలో కానీ, పాత వర్గ దోపిడి వ్యవస్థలు మారి, కొత్త దోపిడీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిసూద్ర (దళిత) కులాలుగానే చూడబడుతున్నాయని ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్వాతంత్రులుగా గాని, యజమానులుగా కానీ వీళ్లు లేదని శ్వాసిత నిషేధాలు లేవని. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమే వర్ణవ్యవస్థ అని అన్నారు. కుల రాకాసిని నిర్మూలించగలిగినప్పుడే కుల వ్యవస్థ పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి వీరస్వామి మాజీ లక్ష్మణ్ గ్రామ నాయకులు నందిపాటి రామకృష్ణ ఉప్పయ్య రాకేష్ వెంకన్న వంగూరి రవి నగేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి: శంకర్‌పల్లి

# మున్సిపల్ కమిషనర్ యోగేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరని మున్సిపల్ కమిషనర్ యోగేష్, రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగ సంఘం ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. మంగళవారం జూనియర్ అసిస్టెంట్ జనార్ధన్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయనను కమిషనర్ సత్కరించి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ గా జనార్దన్ రెడ్డి తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో 35 సంవత్సరాలు పనిచేశారని కొనియాడారు. మున్సిపల్ సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షించారన్నారు. కార్యక్రమంలో మేనేజర్ అంజన్ కుమార్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఉన్నారు.



# డీఎస్పీగా సింగరేణి కార్మికుని కూతురు సృజన

మన /సాక్షి //గొంతుక// గోదావరిఖని// తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో సింగరేణి కార్మికుని కూతురు డీఎస్పీగా పోస్టు సాధించింది. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష ఫలితాలలో 35వ ర్యాంకు సాధించిన రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు గుడెల్లి రాజేశం - రాణి కూతురు గుడెల్లి సృజన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డిఎస్పీగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సృజన డీఎస్పీగా ఎంపిక అవ్వడం పట్ల మాజీ జెడ్పిటిసి మేదరవేన శారద కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్, చిందం రమేష్, విజ్జగిరి భూమన్న చేలుకల జోహార్ తో పాటు పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఇద్దరు పిల్లలు ఉన్న వ్యక్తులే పోటీకి అర్హులు-అనే నిబంధన రద్దుచేయాలి

సెప్టెంబర్30మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజు పల్లి గ్రామం యాదవ సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ మండల నాయకులు దుర్గం యాదమల్లు యాదవ్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు సంతానం కలిగి ఉన్నవారు పోటీకి అనర్హులు అనే నిబంధనను ప్రభుత్వం వెంటనే తొలగించాలని కోరారు,1995 సంవత్సరమ లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిస్థితుల దృష్ట్యా ముగ్గురు పిల్లలు సంతానం ఉన్నటువంటి వ్యక్తులు పోటీ చేయరాదని జీవో తీసుకురావడం జరిగింది, తద్వారా ఎందరో ఆశావుహులు తమ యొక్క గ్రామాలు అభివృద్ధి చేద్దామని సంకల్పం ఉన్న నిబంధన ద్వారా ఏమి చేయలేక ప్రజాసేవకు దూరమై నిరాశ చెందారు,ఈ యొక్క నిబంధన ద్వారా రాష్ట్రంలో జనాభా భారీగా తగ్గే ప్రమాదం ఉంది, కావున ఇది గమనించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నిబంధన తొలగించడం జరిగింది,అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రం లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దీనిపై స్పందించి పునరాలోచించి అక్టోబర్ 9 తారీకు ముందు ముగ్గురు పిల్లలు నిబంధన తొలగించి ముగ్గురు పిల్లలు లేదా ఆపై ఎంతమంది పిల్లలు ఉన్నవారికైనా స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీకి అర్హులుగా ప్రకటించాలని కోరారు, లేనియెడల గ్రామ గ్రామాన పార్టీలకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అందరూ తరలివచ్చి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు,





# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాళీఘాట్ దుర్గామాత.. అమ్మవారి సన్నిధిలో..

## బతుకమ్మ ధూంధాం కార్యక్రమం ఏర్పాటు

# చేసిన బురుగుల నవీన్ కుమార్

పోడ చెట్టు దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన నవీన్ కుమార్ ( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్, మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కాళీఘాట్ దుర్గ మాత అమ్మవారి వద్ద బతుకమ్మ దుంధాం కార్యక్రమం మరియు బొడ్రాయి పోడ చెట్టు దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు.. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని.. కోరుతూ.. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# దసరా సందర్భంగా షాద్‌నగర్ఎమ్మెల్యేఔదార్యం

పారిశుద్ధ్య కార్మికులకు రూ.2 వేల నజరానా సొంత ఖర్చుతో 140 మందికి రూ.2.80 లక్షలు అందజేత సమాజ సేవకులకు కృతజ్ఞతలు తెలిపిన వీర్లపల్లి శంకర్ మన సాక్షి గొంతుక.షాద్‌నగర్, సెప్టెంబర్ 30: సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులకు దసరా సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రబాలిక పరిధిలోని 140 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున, మొత్తం రూ.2.80 లక్షల నగదును సొంత ఖర్చుతో అందజేశారు. మంగళవారం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతాభివందనం తెలిపారు.ప్రతి రోజూ వీధుల్లోకి బయలుదేరి, తెల్లవారుజామున దుర్గంధ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, ఆరోగ్యాన్ని అందించే పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పారిశుద్ధ్య కార్మికులు లేకుంటే సమాజ ఆరోగ్యం తీవ్రమైన సంక్షోభంలో పడి ఉండేది. ముఖ్యంగా కరోనా సమయంలో వారి అవిశ్రాంత సేవలు అనేక ప్రాణాలను కాపాడాయి. వారి కృషి అమూల్యమైనది. అలాంటి సమాజ సేవకులను గౌరవించడం, ఆదుకోవడం మనందరి బాధ్యత," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ సునీత, కాంగ్రెస్ నాయకులు, ఇతర అధికారులు పాల్గొని, పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. ఎమ్మెల్యే ఈ చొరవ ద్వారా సమాజంలోని కీలక వర్గమైన పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు, ప్రోత్సాహం అందించారు.



## నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలి

# అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి.... బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను పరిశీలనమన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు.అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని,ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు.ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు,విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్,ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు ఈ గురుకులంలోనే టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చిలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య,బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మన సాక్షి గొంతుక

బుధవారం01 అక్టోబర్ 2025

# దుర్గామాత మండపాలు సందర్శిస్తున్న ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక నియోజకవర్గంరామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం ఏ పౌరోజ్ లో జై దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్ టి పి సి పరిధిలో ఏర్పాటు చేసిన బ్రదర్స్ యూత్, త్రిశూల్ యూత్, హిందూ వాహిని, భవాని యూత్, హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో దుర్గా మాత మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు. .

# అనారోగ్యానికి గురైన వ్యక్తికి కెహెచ్ఆర్ ఆర్థిక సహాయం

సెప్టెంబర్30మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ మాదిరే సిద్దపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండు కొమురయ్య కాలుకి గాయం కావడంతో,అరోగ్యం క్షిణించి బాధపడుతున్నారు,ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కేహెచ్ఆర్ ఫౌండేషన్



చైర్మన్,తెలంగాణ ఉద్యమ మలిదశ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఫోన్లో మాట్లాడి వారిని పరామర్శించారు,వారి సహకారంతో బీఆర్ఎస్ పల్లెర్ల గ్రామశాఖ ఆధ్వర్యంలో 10,000/-రూపాయలను గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి అందజేశారు,ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లోడి రాజు గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి,సోలిపురం వెంకట్ రెడ్డి,నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి,బండి మల్లయ్య,మంగ శ్రీనివాస్, నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి,పెసరకాయల నర్సిరెడ్డి,యాట మల్లిఖార్జున్,బత్తిని శివ,దండు మల్లేష్,దండు నవీన్, దండు శశి,బొంగు మధు,తదితరులు పాల్గొన్నారు,

# పాశం నరసింహారావుకి దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. ఘనంగా సన్మానించిన జర్నలిస్ట్చిక్కిరిశ్రీకాంత్



జర్నలిస్ట్ చిక్కిరి.శ్రీకాంత్ అమ్మవారి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ( మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. అంబేద్కర్ కాలనీలోని.. దుర్గామాత అమ్మవారికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు.. రావడంతో ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు.. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



# పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి: మాజీ మంత్రి సబితా రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో మాజీ జెడ్పిటిసి నారాయణ నివాసంలో బిఆర్ఎస్ ఆమె ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు గడపగడపకు వివరించాలని ఆమె కోరారు. సమావేశంలో మండల, మున్సిపల్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# అమ్మవారి స్మరణలో భవాని దీక్షాపరులు భవాని స్వాములకు అన్నప్రసాద వితరణ

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి జయదుర్గ ఆలయంలో భవాని దీక్ష మాల ధారణ స్వాములకు మంగళవారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి,వ్యాల్ల శ్రావ్య హరీష్ రెడ్డి, దంపతులతో కలిసి అన్న ప్రసాదం( బిక్ష) వితరణ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో దసరా, శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా ఉత్సవాలు జరుపుకుంటారని రామగుండం నియోజకవర్గంలో కూడా రాక్షస పాలన సంహారం జరిగి రాబోయే రోజుల్లో ఘనంగా విజయ గర్వంతో ఉత్సవాలు జరుపుకునేలా అమ్మలగన్న అమ్మ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు అందజేయాలని కోరారు. అమ్మవారి కంకణదీక్షా పరులు కొప్పుల ఈశ్వర్ అమ్మవారి సేవలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం లో జయ దుర్గ ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు పారిశ్రామిక ప్రాంతంలో భక్తి విరాజిల్లేలా కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఎంతో భక్తిశ్రద్ధలతో భవాని మాల ధారణ చేసి అమ్మవారి స్మరణలో పాల్గొంటున్న భవాని మాలాధీక్షాపరులకు అన్న ప్రసాదం వితరణ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. జగన్మాత శ్రీ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, మూల విజయ రెడ్డి, జాహిద్ పాషా, సిగిరి రాము, పోలాడి శ్రీనివాస్ రావు, నడిపెల్లి సాయి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండా సురేష్, రవీంద్ర చారి, బొడిగె శ్రీనివాస్, యుగంధర్, మొలుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

సెప్టెంబర్30మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలం,మండల పరిసరాల గ్రామ ప్రజలకు శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేష్ మాట్లాడుతూ దసరా పండుగ విశిష్టత గురించి మాట్లాడుతూ, సెప్టెంబర్ నెల లేదా అక్టోబర్ నెలలో వచ్చే దసరాను అన్ని పండుగల కంటే పెద్ద పండుగగా భావిస్తారు,ముఖ్యంగా హిందువులు ఎక్కువగా చేసుకునే పండుగ అని కూడా అంటారు, తెలంగాణలో అమావాస్య నుండి నవమి వరకు బతుకమ్మ ఆడతారు, తొమ్మిది రోజులు నవరాత్రులు దుర్గామాత కు పూజలు చేసి,పదవ రోజున దసరా పండుగ ఘనంగా జరుపుకుంటారు,అలాగే ఈ పండుగ చెడుపై మంచి



విజయం సాధించడం విజయదశమి అని కూడా అంటారు, అలాగే జమ్మి వృక్షానికి పూజ చేసి కుటుంబంలో ఉన్నవారికి జమ్మిపెట్టి ఒకరినొకరు అలాయి బాలాయి తీసుకొని,ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకునే పండుగ,ఇలాంటి దసరా పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని అన్నారు,అలాగే పల్లెల నుండి పట్నాలకు,పట్నాల నుండి పల్లెలకు వచ్చేవారు,బస్సు ప్రయాణం చేసేవారు,కారు ప్రయాణం చేసేవారు,ద్విచక్ర వాహనం మీద వచ్చేవారు,వారి గమ్యాలైన సొంత గ్రామాలకు చేరేవరకు జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు,

# రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వయంగా భక్తులకు అన్నం వడ్డిస్తూ, దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. గ్రామం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలందరిపై కురవాలని కోరుతూ సమాజంలోని ఐక్యత, సేవాభావం మరింతగా పెరగాలని సూచించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిలుముల కిరణ్ రెడ్డి చిలుముల నర్సిరెడ్డి కర్నే రమేష్ కొండపల్లి సూర్య కుమార్ కొండపల్లి నవీన్ కుమార్ కర్నే రవి కర్నే రాజేష్ తోట వెంకట్ కర్ని రమేష్, తోట వెంకట్, కర్ని రవి, కొండపల్లి కుమార్, నవీన్. పి.అశోక్ వార, నాగరాజు కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులందరూ ఉత్సాహంగా పాల్గొని దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం దుర్గాదేవిని వేడుకొన్నారు.

# మేరా దేశ్ ఫైల్ సదస్సుకు వెళ్లిన బిజెపి నాయకులు

సెప్టెంబర్30మన సాక్షి గొంతుక ఆత్మకూర్(యం)హైదరాబాదులో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న మేరా దేశ్ ఫైల్ కార్యక్రమానికి ఆత్మకూరు మండలం నుండి తరలి వెళ్లిన బిజెపి నాయకులు,ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కోశాధికారి గుజ్జా సోమ నరసయ్య,రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంబోజు అంజయ్య,యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఏలూరు పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,




# ఏఐపీకేఎంఎస్ ప్రథమ మహాసభ జయప్రదం చేయండి.

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 30 //మన సాక్షి గొంతుక//అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ ప్రథమ మహాసభ అక్టోబర్ 8న ఖమ్మం రూరల్ మండలం వెంకటాయపాలెంలో జరుగుతాయని వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ జనరల్ బాడీ దమ్మాయిగూడెం గ్రామంలో అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నాడు జరిగినది ఈ జనరల్ బాడీ సమావేశం కి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుత గ్రామ సభలను ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలను గుర్తించి కూలి చేసే వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులు ఇవ్వాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ పథకానికి సంవత్సరానికి 10 లక్షల కోట్లు కేటాయించి రోజు కూలికి 600 రూపాయలు చెల్లించాలి. రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ బీడీ.గీత ,చేనేత ,వృద్ధులకు సంవత్సరానికి 48 వేల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టాన్ని ఏర్పాటు చేయాలి. వీటితోపాటు కూలీలందరి కూడా పెంచాలని ఏఐపీకేఎంఎస్ డిమాండ్ చేస్తుంది. వ్యవసాయ కూలీల అందరికీ స్థలం కేటాయించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను క్రింద ఇండ్లు నిర్మాణం చేపట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అన్నారుఈ కార్యక్రమంలో ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శివలింగం, రాష్ట్ర సహాయ కార్యదర్శి బందేల వెంకయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి రెంటల యాదగిరి. వీర్ల వెంకట అప్పారావు. చిర్రా బిక్షం. తదితరులు పాల్గొన్నారు



# అంబటి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించిన పాతర్లపాడు గ్రామశాఖ.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బొర్ర శేషగిరిరావు, మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్రావు, మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ,పాతర్లపాడు గ్రామ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఐతం ఆనందరావు,కాంగ్రెస్ నాయకులు మద్దినేని నాగేశ్వరరావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు,కంచుమర్తి రమేష్, వట్టి కొండ నాగేశ్వరరావు, నల్లబోతు వెంకటేశ్వర్లు,మాజీ వార్డ్ మెంబర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జర్నలిస్ట్ దంపతులు

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జర్నలిస్ట్ చిక్కిరి. పూజ శ్రీకాంత్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో.. ఉన్నప్పుడు పూజ చేసిన వారికి మరియు ఈ యొక్క పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సరస్వతి దేవి.. ప్రతి ఒక్కరికి జ్ఞానాన్ని అందజేయాలని.. ప్రత్యేకంగా మా యొక్క కుమారులు.. ముగ్గురు అమ్మవారి దీక్షను తీసుకోవడం జరిగింది అందుకే పిల్లల పట్ల అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మరియు ఈ యొక్క పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరి పైన అమ్మవారి ఆశీస్సులు ఉండాలని.. అలాగే చిన్నారులకు.. ప్రత్యేకించి పాదపూజలు నిర్వహించడం మరియు నన్ను గౌరవించి వివిధ పార్టీ నాయకులు ఈ యొక్క పూజ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.. గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరికి ఆ చదువుల తల్లి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్నారులు.. యువకులు.. వివిధ పార్టీ నాయకులు.. యువజన సంఘ నాయకులు.. పాల్గొనడం జరిగింది అని చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు









# కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ముఖ్య సమావేశం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:)రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు జెడ్పిటిసి,ఎంపిటిసి మరియు గ్రామపంచాయతీ ఎన్నికలపై కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆల్ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.కలెక్టర్ నారాయణరెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు,అధికారులు హాజరయ్యారు



# భారతదేశం విశ్వ గురువు గా ఎదగాలి :

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 30 ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేగుంట మండలంలోని చందాయిపేటలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేగుంట మండలంలోని చందాయిపేటలో విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా పబ్బ నగేష్, వక్త గా విశ్వహిందూ పరిషత్ మెదక్ విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్టి మల్లేష్ మాట్లాడుతూ భారతదేశం విశ్వ గురువుగా ఎదగాలంటే, భారతదేశంలోని భారతీయులందరూ సంఘటితంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందని, పంచ పరివర్తన ద్వారా ఆర్ఎస్ఎస్ సమాజంలో మార్పుకు ప్రయత్నిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, అన్నం ఆంజనేయులు, యాదగిరి,శోభన్, చల్లా లక్ష్మణ్, రామకృష్ణ, వెంకటరమణ, మల్లేశం,బాలేష్, తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణంలో 14వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా ఆదివార%శీ% రోజున జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి 5 వేల రూపాయలు అందజేశారు.ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వార్డు మాజీ కౌన్సిలర్ స్వరూప,మాజీ కౌన్సిలర్ పా%శీ%డు,నవీన్ మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమ్మవారిని మొక్కుకొని ధూప నైవేద్యాలు స్వీకరించినారు.ఈ కార్యక్రమం శ్రీనివాస్ దేవిక దంపతులు,ఆదర్శ యూత్ సభ్యులు బొపిచేటి శ్రీనివాస్,వెంకటేష్,బిక్షపతి, అశోక్,భానుచందర్ రెడ్డి, కిరణ్,సాయి కృష్ణ,రాజు,మహేష్,చందు, మనీ,భాస్కర్,సతీష్, వెంకటేష్ ,అఖిల్,అనిల్, రాకేష్,కార్తీక్,సతీష్ కార్తీక్,భరత్,అనిల్,మధు రాజు,శ్రీకాంత్,శివ,వర్ధన్,కృష్ణ చైతన్య,నందగోపాల్,సాదిక్ శివకుమార్,అజయ్,యశ్వంత్ అర్జున్ పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 30 చేగుంట మండలం వడియారం గ్రామంలోరాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది దీనిని పురస్కరించుకొని వడియారం గ్రామంలో విజయదశమి ఉత్సవం నిర్వహణ చేయడం జరిగింది ఆర్ఎస్ఎస్ సంస్థ వ్యక్తి పూజ లేకుండా వ్యక్తి నిర్మాణంతో తద్వారా సమాజ నిర్మాణం తద్వారా దేశ నిర్మాణం కోసం కృషి చేస్తుందని భారత దేశ అభివృద్ధికి ప్రపంచ శాంతికి తోడ్పడుతుందని ఈ కార్యక్రమంలో హాజరైనటువంటి సంఘ స్వయంసేవకు పేర్కొనడం జరిగింది.



# శంకర్‌పల్లి మండల బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం, దొంతాన్ పల్లి, మహారాజ్ పెట్, మోకిల తాండ గ్రామాలకు చెందిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గోపులారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కొరకు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు.



# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:స్థానిక 14 వ వార్డు అంబేద్కర్ నగర్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.ఆడబిడ్డలు తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలిచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు గౌరమ్మ ఉయ్యాలో...అంటూ మొదలుపెట్టి పోయిరా గౌరమ్మ పోయి రావమ్మా అంటూ, గౌరమ్మను కొలిచికి గంగమ్మ ఒడికి చేర్చినారు.వీడ్కోలు పలికి తొమ్మిది రోజులపాటు గౌరమ్మను కొలిచి సోమవారం సాగనంపారు సద్దుల బతుకమ్మ పురస్కారాల సందర్భంగా జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి సుజాత కు చీరే, 3000 రూపాయల చెక్కు,రెండవ బహుమతి వనితకు చీరే,2000 రూపాయల చెక్కు,మూడవ బహుమతి సుమలత కు చీరే 1000 రూపాయల చెక్కు, నాలుగో బహుమతి అజితకు చీరే,ఐదో బహుమతి కల కు చీరే అందజేసినారు.ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్,శ్రీధర్,సురేందర్, మల్లేశం,వాసు,సత్తిరెడ్డి, చందు,నల్ల ఆంజనేయులు, రాజు,భాగ్యలక్ష్మి,రజిని, సమ్మక్క పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అన్ని విధాలుగా కృషి చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశమైన జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషి చేయాలని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరించాలని, తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క బాకీ కార్డు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి



మన సాక్షి గొంతుక న్యూస్/లింగాల ఘనపురం:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి అన్నారు.మండలంలోని నెల్లుట్ల గ్రామంలో తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవ శాసన సభ్యులు కడియం శ్రీహరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు కొరకై కృషి చేయాలన్నారు.నాకు అవకాశం రాకున్నా నాతో పాటుగా కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న ప్రతి నాయకునికి సముచిత గౌరవం దక్కే విధంగా నా పూర్తి సహకారం ఉంటుందన్నారు.నియోజవర్గంలో అభివృద్ధి ఎజెండాగా కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజవర్గంలో ఆదర్శవంతమైన పాలన అందిస్తూ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే రేపటి రానున్న ఎన్నికల ఫలితాలు రెఫరెండంగా నిలవాలన్నారు.మండలంలో మొట్టమొదటిసారి గోదావరి జలాలతో అన్ని చెరువులు నింపడం జరిగిందన్నారు.రెండో పంటకు కూడా జలాశయాలు సిద్ధంగా ఉన్నాయి.మండలంలో వివిధ గ్రామాల ఎస్సి కాలనీల నందు 2.75 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది.జీడికల్ నుండి జనగామకు డబుల్ బిటి రోడ్డు మంజూరు చేయడం జరిగింది.రెండు సంవత్సరాల కాలంలోనే మెజార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోగలిగాం.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం మెండుగా ఉంటుంది అని అన్నారు.మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన అలంపల్లి నారాయణ, యాదగిరి, మాతృమూర్తి అలంపల్లి లక్ష్మమ్మ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చి అంత్యక్రియల కోసం 5 వేల రూపాయలు మాజీ ఎంపీటిసి జ్యోతి అరవింద్ నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రామావత్ హరి నాయక్, యాదయ్య పెరుమాండ్ల, జెసిబి జంగయ్య, హరి కిషన్ తదితరులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించండి: రేణుక చౌదరి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు తెలంగాణ రాజకీయాలకు ఫైర్ బ్రాండ్ శ్రీమతి రేణుక చౌదరికి విజయదశమి సందర్భంగా ఈరోజు హైదరాబాద్ వారి నివాసంలో ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మిత్ర బృందం విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రేణుక చౌదరి కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ రేపు పల్లెల్లో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొని పోయి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులకు రేణుక చౌదరి సూచించారు.అనంతరం జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో రేణుక చౌదరిని శాలువాతో సత్కరించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు గురుబ్రహ్మం దోర్నాల వెంకటరవి తదితరులు ఉన్నారు.



## సరస్వతి దేవి అమ్మవారి పూజలో పాల్గొన్న విజయ్ కుమార్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 30 హైదరాబాద్ హిందు పర్వదినాల్లో అత్యంత పవిత్రమైన ఉత్సవాలే శరన్నవరాత్రి ఉత్సవాలు మనిషిలో సద్గుణాలు పెంపొందాలన్నా, కర్మ విముక్తి కావాలన్నా, మానసిక శక్తిని పెంపొందించుకోవాలన్న దుర్గామాత అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించాలని కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ కోరారు. దసరాసర నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని సోమవారం సాయంత్రం చెక్కలోని గూడ గ్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అన్న ప్రసన్న స్వాములకు బిక్ష పెట్టారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో కొలుస్తూ పూజలు చేయడం మన సంప్రదాయమని, హిందూ పర్వదినాలలో అత్యంత పవిత్రమైన, భక్తి శ్రద్ధలతో కూడిన ఉత్సవాలు శరన్నవరాత్రి ఉత్సవాలు అని పేర్కొన్నారు. దసరా పర్వదినం అమ్మవారికి చేసే పూజా తంతువు అధర్మంపై ధర్మం గెలుపును సూచిస్తుందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి కార్యక్రమంలో దయ , కృపతో రైతులు సంతోషంగా ఉండాలని, సకలజనులు ప్రశాంతమైన వాతావరణంలో జీవనం సాగించాలని ఆకాంక్షించారు.



## దుర్గామాత భవాని మండపం దగ్గర అన్న ప్రసాదం లక్ష్యం

మన సాక్షి గొంతుక గోదావరిఖని లక్ష్యం పురం 14వ డివిజన్ కార్పొరేషన్ ఏరియా దుర్గామాత మండపం దగ్గర మంగళవారం నాడు దుర్గామాత భవాని స్వాములకు అన్న ప్రసాద్ కార్యక్రమం గ్రామ సభ్యులంతా భక్తులు కలిసి ఒక ఐక్యతగా ఏర్పడి అన్నదాన కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా మా అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని చేసుకోవడం జరిగింది. భవాని భక్తులకు మరియు గ్రామ పెద్దలు మహిళా భక్తులకు అన్నదాన కార్యక్రమం భక్తులు పాల్గొన్నారు

## ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా సరే పోటీ చేసే విధంగా ప్రభుత్వం జీవో పాస్ చేయాలి:

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 30: (మన సాక్షి): స్థానిక ఎన్నికలలో ఇద్దరి కంటె ఎక్కువ పిల్లలు ఉన్నా సరే పోటీ చేసే విధంగా ప్రభుత్వం జీవో పాస్ చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి



అధికార ప్రతినిధి తొండ రవి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నిబంధనను కేవలం స్థానిక ఎన్నికలకు (సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పీఏసిఏస్ చైర్మన్ ) మాత్రమే పరిమితం చేయడం వలన గ్రామీణ ప్రాంతాలలోని హిందూ సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. 1995 నుండి అమల్లోకి వచ్చిన ఈ నిబంధన వల్ల అనేక మంది అర్హులైన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన మండిపడ్డారు. ఈ నిబంధనను గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల నుండి రద్దు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.ఒకవేళ ఈ నిబంధనను కొనసాగించాలంటే, అది స్థానిక ఎన్నికలకు మాత్రమే కాకుండా ఎమ్మెల్సీ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకూ కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే అందరికీ తొలగించాలని పట్టుబట్టారు. నిబంధనలు ఒక వర్గానికే పరిమితం చేయడం సమాజంలో అసమానతలకు దారి తీస్తోందని. ముఖ్యంగా గ్రామాల్లో అధిక జనాభా కలిగిన హిందూ సమాజం నష్టపోతుందని స్పష్టం చేశారు. ఇటీవల మంత్రి సీతక్క ఈ నిబంధనను రద్దు చేస్తామని ప్రకటించారని కూడా గుర్తుచేశారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనను ఇప్పటికే రద్దు చేశారని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఈ నిబంధనను రద్దు చేయాలని లేకపోతే అన్ని రకాల ఎన్నికలకు ఒకే విధంగా వర్తింపచేయాలని గట్టిగా ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో సమానత్వం కోసం ఇది తప్పనిసరని తొండ రవి ప్రభుత్వానికి సూచిస్తూ హితవు పలికారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టకండి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 30 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగనున్న ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచి వార్డు మెంబర్లు గా పోటీ చేసే అభ్యర్థులు తొందరపడి డబ్బులు ఖర్చు పెట్టవద్దని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు సూచించారు.మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ.అసలు ఎన్నికలు జరుగుతాయో వాయిదా పడతాయో తెలియని అయోమయంలో అటు ప్రభుత్వంతో పాటు ఇటు రాజకీయ పార్టీలు మరొక పక్కా ప్రజలు ఉన్నారని, అందువల్ల అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టి కుటుంబాలని ఆగం చేసుకోవద్దని ముఖ్యంగా దసరాకు దావతుల పేరుతో ఖర్చు చేయడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని సదరు ఓటరు అందరి అభ్యర్థుల దగ్గర దావత్ లు స్వీకరిస్తాడని, ఎన్నికల నోటిఫికేషన్ 9వ తేదీన విడుదల చేస్తానికి ప్రధాన కారణం ఎనిమిదవ తేదీన హైకోర్టు తీర్పు ఉన్నందున 8వ తేదీ తీర్పును పట్టి ప్రభుత్వం తొమ్మిదవ తేదీ నోటిఫికేషన్ విడుదల చేస్తుందని అంటే ప్రభుత్వానికే ఎన్నికలు జరుగుతాయి అనే నమ్మకం లేదని, గతంలో మహారాష్ట్ర లో ఎన్నికలు నిర్వహించిన తర్వాత చెల్లుబాటు కాకుండా పోతే ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల పరిస్థితి దారుణంగా ఉంటుందని 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కేంద్రంలో బిజెపి నాటకం ఆడుతోందని ఎందుకు షెడ్యూల్ 9 లో బీసీ రిజర్వేషన్ బిల్లు చేర్చకుండా జాప్యం చేస్తున్నారో బీసీ జాతికి బిజెపి సమాధానం చెప్పాలని ఈ ఎన్నికలు వాయిదా పడితే అందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, బీసీలు చైతన్యవంతమై బిజెపిని బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారుఆయన వెంట పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికే భరత్ సజ్జాపురం మాజీ సర్పంచ్ నరసింహ నక్క వెంకట్ ధూపాటి అనిల్ ఎల్లాపురం వెంకట్రావు ఉన్నారు.



## దుర్గామాత వద్ద మహా అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మంగళవారం దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దుర్గామాత వద్ద గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్, గాలి శ్రీను గౌడ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమతం జగదీశ్ రెడ్డి,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెలుగు దేవాలయ కమిటీ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్ మండల బీఆర్ఎస్ యువజన నాయకులు కూనూరు సైదిరెడ్డి,కుప్ప పృథ్వీరాజ్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ గౌడ్,కూరాకుల లింగయ్య యాదవ్,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గుర్రంపోడు మండల కేంద్ర ప్రజలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు ఎంపిటీసీగా



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో గుర్రంపోడు ఎంపీటీసీ స్థానం జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో అధికార పార్టీ నుండి మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కమతం జగదీశ్ రెడ్డి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.జానారెడ్డి కుటుంబానికి దగ్గరగా ఉండడం,నిత్యం ప్రజలతో మమేకమై ఉండడం,పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారం లేని సమయంలో పార్టీని నమ్ముకొని ప్రజల పక్షాన నిలబడడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో జనరల్ స్థానాల్లో జనరల్ అభ్యర్థులనే బరిలో దింపే ఆలోచన అధికార పార్టీ చేస్తున్నట్టు సమాచారం.యూత్ కాంగ్రెస్ కి స్థానిక ఎన్నికల్లో 15 శాతం సీట్లు కేటాయించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎంపిటీసీ అభ్యర్థిగా కమతం జగదీశ్ రెడ్డికి టికెట్ దాదాపు ఖరారు ఐనట్టుగా తెలుస్తుంది.



### యాచారం మంచాల ఇబ్రహీంపట్నం మండలాల్లో

# ఊరేగింపు రథాల పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాల్లో మంగళవారం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంచాల మండలంలోని లింగంపల్లి గ్రామ దేవాలయానికి, ఇబ్రహీంపట్నం మండలంలోని సీతారాంపేట్ గ్రామానికి సీతారామ ఆంజనేయ స్వామి ఆలయానికి ఊరేగింపు రథాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడితే,ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని అన్నారు.యువత డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, యువత సరైన మార్గంలో వెళ్లాలని సూచించారు.ఈ మహమ్మారిని అంతం చేసి, నిర్మూలించే వరకు బిఆర్ఆర్ ఫౌండేషన్ పని చేస్తుందని, ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూడిద రామిరెడ్డి,టెకులు సుదర్శన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, అచ్చన్న జంగయ్య యాదవ్,సురెందర్ రెడ్డి,యార వెంకటేష్,ఐలేష్, ముదుపు గోపాల్ బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 30 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)ఇటీవల వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో ఉద్యోగ సాధించి గొల్లపెల్లి కి వచ్చిన కనుకుట్ల అరవింద్ రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు.గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన కనుకుట్ల రవీందర్ రెడ్డి (న్యాయవాది), అరుంధతి (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) దంపతుల కుమారుడు అరవింద రెడ్డి గ్రూప్ వన్ ఫలితాలలో రాష్ట్రంలో 140 వ ర్యాంకు, జోన్ లో 70 వ ర్యాంకు సాధించి మంచిర్యాల జిల్లాలో ట్రెజరీ అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా ఎంపికయ్యాడు.విధులలో చేరి మొదటిసారి మంగళవారం స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా రవీందర్ రెడ్డి మిత్రులు అరవింద రెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది లేదని నేటి యువత అరవింద్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని వారు ఎంచుకున్న లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు.ఐఏఎస్ సాధించడమే లక్ష్యమని అరవింద్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో అంకం లింబాద్రి, చౌటపల్లి తిరుపతి, ఎనగందుల సుదర్శన్, గాజంగి హనుమన్లు తదితరులు పాల్గొన్నారు.



# కుంకుమ అర్చన పూజలు..

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,తమ్మడపల్లి గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా మంగళవారం రోజున కుంకుమార్చన చేయడం జరిగింది. అమ్మవారికి ప్రత్యేక మొక్కలు చెల్లించి ,అందరూ బాగుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యగారు కార్తీక్ శర్మ గణేష్ యూత్ టీం సభ్యులు రంగు బాలకృష్ణ బెజడి మధుకర్ రెడ్డి, కాసగోని రాజశేఖర్, పద్మ అజయ్, కుమార్ ,దొమ్మాట రాకేష్ ,రంగు భానుచందర్ ,మేకల మధు, పగిడిముంతల శ్రీధర్ ,కంసాని జయవర్ధన్ రెడ్డి ,రంగు తరుణ్ గౌడ్, మట్టి అశోక్ ,పయ్యావుల లోకేష్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# దుర్గామాతకు మొక్కులు చెల్లించిన కావ్యబాపురెడ్డి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్న రామ చర్ల గ్రామంలో దుర్గామాత కు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కావ్యబాపురెడ్డి ప్రత్యేక మొక్కలు చెల్లించి, హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ దుర్గా మాత ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నారు.

# ప్రకృతిని కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ

### -చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్...

**చేగుంట మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.**



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 30 చేగుంట మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.ప్రకృతిని కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ పూలనే గౌరమ్మగా కొలుచుకునే అద్భుతమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. పూలను దేవతగా కొలిచే గొప్ప సంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో సొంతమైందని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ తో పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అన్ని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు.

# యువ క్రికెటర్ తిలక్ వర్మని సన్మానించిన ముఖ్యమంత్రి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 30 హైదరాబాద్ ఆసియా కప్ -2025 లో భారత జట్టును విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యువ క్రికెటర్ తిలక్ వర్మను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు.హైదరాబాద్ చేరుకున్న తిలక్ వర్మ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను, కోచ్ సలాం బయాష్‌ను ముఖ్యమంత్రి సత్కరించారు. తిలక్ వర్మ తన క్రికెట్ బ్యాట్‌ను ముఖ్యమంత్రి కి బహూకరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఖాజా పాషాకు ఘన సన్మానం:

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

షాద్‌నగర్, సెప్టెంబర్ 30 టీడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన ఖాజా పాషాను షాద్‌నగర్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖాజా పాషాను పూలమాలలు, శాలువాతో సత్కరించి, ఆయన నాయకత్వాన్ని కొనియాడారు.జర్నలిస్టుల మాటలు: ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎస్.పీ. బాలు, శంకర్, వానరసి జగన్ మాట్లాడుతూ, "ఖాజా పాషా ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కార మార్గాలు దొరుకుతాయని ఆశిస్తున్నాం. జర్నలిస్టులు వృత్తిలో ఎదుర్కొనే ఇబ్బందులను అర్థం చేసుకుని, వాటిని పరిష్కరించే దిశగా ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుంది," అని అన్నారు. "మీడియా బలపడితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. సమాజానికి వెలుగునిచ్చే మీడియా అభివృద్ధికి ఖాజా పాషా వంటి నాయకులు అవసరం," అని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు ప్రమాద భీమా, వైద్య సౌకర్యాలు, విద్య, భద్రత వంటి సదుపాయాలు అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు.ఖాజా పాషా మాటలు: సన్మానం అనంతరం ఖాజా పాషా మాట్లాడుతూ, "జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. మీడియా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తాం. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభంగా ఉన్న మీడియా బలోపేతం కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుంది," అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జర్నలిస్టులు ఎస్.పీ. బాలు, నర్సింహ రెడ్డి, శ్రీశైలం, శంకర్, వానరసి జగన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం షాద్‌నగర్‌లో జర్నలిస్టుల ఐక్యతను, ఖాజా పాషా నాయకత్వంపై వారి నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది.



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనగామ పట్టణంలో అమ్మబావి మార్కెట్ ఏరియా లో ఏర్పాటు చేసిన అమ్మవారిని జనగామ శాసనసభ్యులు డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జనగామ పట్టణం లోని ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పార్థించారు.

# మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్: